

ఎన్నా చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఉప కమిషనర్‌ నరసింహ



నిమజ్జనానికి ముందుగా గణనాథుడికి హారతి ఇస్తున్న దంపతులు



వెన్నెలగడ్డ ఎన్నా చెరువులో నిమజ్జనం చేస్తున్న సిబ్బంది..

గంగమ్మ ఒడికి గణనాథుడు



వెన్నెలగడ్డ ఎన్నా చెరువులో కుటుంబ సమేతంగా నిమజ్జనానికి వచ్చిన భక్తులు



జీడిమెట్ల ఉడ్స్‌ కాలనీలో రూ.1.11 లక్షలకు లడ్డూను సొంతం చేసుకున్న మల్లేష్‌



సూరారం లింగ చెరువులో క్రేన్‌తో గణనాథుడిని నిమజ్జనం చేస్తు..

కుత్బుల్లాపూర్‌: గణేష్‌ నిమజ్జనాలు మంగళవారం కుత్బుల్లాపూర్‌ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న చెరువుల్లో విజయవంతంగా ముగిశాయి. గణేష్‌ మహరాజ్‌కి జై.. గణపతి బప్పా మోరియా అంటూ భక్తులు పాటలు పాడారు. సూరారం లింగా చెరువు, వెన్నెలగడ్డ ఎన్నా చెరువు, బాచుపల్లి, ప్రగతినగర్‌, కొంపల్లి, దుండిగల్‌, బౌరంపేట్‌ ప్రాంతాల్లోని చెరువుల వద్ద భారీ ఎత్తున గణనాథుల విగ్రహాల నిమజ్జనాలు జరిగాయి. లా అండ్‌ ఆర్డర్‌, ట్రాఫిక్‌ పోలీసులు, ఇంజినీరింగ్‌, పారిశుద్ధ్యం, వైద్యారోగ్యశాఖ అధికారులు సమన్వయంగా వ్యవహరించి నిమజ్జన ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టారు. చిన్నపాటి విగ్రహాలతో పాటు భారీ సైజు విగ్రహాలను క్రేన్‌ల సహాయంతో చెరువుల్లో సిబ్బంది నిమజ్జనం చేశారు.

పోటాపోటీగా వేలం పాటలు

వినాయక నిమజ్జనాలకు చివరిరోజు కావడంతో పలు మండపాల వద్ద గణేశ్‌ లడ్డూను వేలం పాటలు జోరుగా కొనసాగాయి. భక్తులు గణేశ్‌ లడ్డూలను సొంతం చేసుకునేందుకు పోటీ పడి మరీ వాటిని దక్కించుకున్నారు.



బాచుపల్లిలోని సాయి అనురాగ్‌ కాలనీలో..



వెన్నెలగడ్డ ఎన్నా చెరువులో నిమజ్జనం చేసేందుకు వస్తున్న భక్తులు



నిజాంపేట్‌లో రూ.5.4 లక్షలకు లడ్డూను సొంతం చేసుకున్న కొలన్‌ భద్రారెడ్డి



బౌరంపేట్‌లో రూ.5.60 లక్షలకు లడ్డూను దక్కించుకున్న జోశ్విన్‌



నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మేడ్చల్‌ డీసీపీ కోటిరెడ్డి

అపురూప కాలనీలో రూ.2.60 లక్షలకు లడ్డూను సొంతం చేసుకున్న నాగభూషిరెడ్డి





నిజాంపేట్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ



ప్రత్యేక వాహనంపై గణనాథుడిని నిమజ్జనానికి తరలిస్తూ..



సూరారం లింగ చెరువు వద్ద డ్రోన్‌ పని తీరును పరిశీలిస్తున్న ట్రాఫిక్‌ సీఐ శ్రీనివాస్‌

మురుగు పారుతున్నా పట్టించుకోరా?



సుభాష్‌నగర్‌ పైపులైన్‌ రోడ్డులో పారుతున్న డ్రైనేజీ నీరు

కుత్బుల్లాపూర్‌ : అది ప్రధాన రోడ్డు. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ రోడ్డుపై డ్రైనేజీ పొంగిపొర్లుతుంది. జీడిమెట్ల డివిజన్‌ సుభాష్‌ నగర్‌ పైప్‌లైన్‌ రోడ్డులో వారం రోజులుగా స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తక్షణ మరమ్మతుల కింద పనులు చేయాల్సిన అధికారులు పైపులు తెచ్చి అక్కడ వేసి వెళ్లారు. పనులు ముందుకు సాగడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రోడ్డులో దుర్గంధం వ్యాపించే విధంగా ఉన్నప్పటికీ దీనిపై దృష్టి పెట్టకపోవడం విశేషం. ఇప్పటికైనా అధికారులు తక్షణమే పనులు చేపట్టి డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

శ్రీవిరాట్‌ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

చింతల్‌: చింతల్‌ డివిజన్‌ శ్రీసాయి కాలనీలోని అభయ ఆంజనేయ స్వామి, పోచమ్మ గుడి ఆవరణలో మంగళవారం శ్రీ విరాట్‌ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ యజ్ఞ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఉదయం 8 గంటలకు విశ్వకర్మ పతకావిష్కరణ , పుణ్యావచనం, గణపతి పూజ, కలశపూజ నిర్వహించారు. ఉదయం 9 గంటలకు విశ్వకర్మ యజ్ఞ కార్యక్రమం నిర్వహించి మధ్యాహ్నం 1 గంటకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌, విశ్వకర్మ సంఘం నేతలు పుల్లోజు బాలరాజుచారి, బుల్లోజు కిషోర్‌చారి, నందిపేట రవీందర్‌చారి, మల్లేష్‌ చారి, ఉపేందర్‌చారి, జయంచారి, కరుణాకర్‌చారి, ఎంపీ ప్రవీణ్‌ చార్యులు పాల్గొన్నారు.



విశ్వకర్మ యజ్ఞంలో పాల్గొన్న విశ్వబ్రాహ్మణులు

పకడ్బందీగా పోలీసుల చర్యలు

కుత్బుల్లాపూర్‌: గణేష్‌ నిమజ్జన ఏర్పాట్ల విషయంపై మేడ్చల్‌ డీసీపీ కోటిరెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. మొత్తం 250 మంది ప్రత్యేక సిబ్బందితో పాటు ఆయా పోలీస్‌ స్టేషన్ల సిబ్బందితో వెన్నెలగడ్డ ఎన్నా చెరువు, సూరారం కట్టమైసమ్మ ప్రాంతాల్లో నిమజ్జన ప్రక్రియ శాంతియుత వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టారు. మంగళవారం ఉదయం నుంచి సూరారం, దుండిగల్‌, పేట్‌బషీరాబాద్‌, అల్వాల్‌, శామీర్‌పేట్‌, జీనోమ్‌ వ్యాలీ, ఎస్‌హెచ్‌ఓలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగారు. మేడ్చల్‌ డివిజన్‌ పరిధిలో మొత్తం 1700కు పైగా వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయగా.. వాటిలో మంగళవారం రాత్రి వరకు 90 శాతం నిమజ్జనం జరిగినట్టు డీసీపీ కోటిరెడ్డి 'సాక్షి'కి తెలిపారు. గణేష్‌ మండప నిర్వాహకులు సమన్వయంతో వ్యవహరిస్తూ 11 రోజులుగా పోలీసులకు సహకరించారని అన్నారు.

కాళికాదేవి ఆలయంలో మహాయజ్ఞం



యజ్ఞంలో పాల్గొన్న భక్తులు

జగద్గిరిగుట్ట: విశ్వకర్మ జయంతి సందర్భంగా జగద్గిరిగుట్ట కొండపై ఉన్న శ్రీకాళికాదేవి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మహా యజ్ఞం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

జీడిమెట్ల: ప్రధాని నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా మంగళవారం జీడిమెట్ల డిపో వద్ద బీజేపీ నాయకులు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఇన్‌చార్జి ఎస్‌.మల్లారెడ్డి, రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు ఎం.ఎస్‌.వాసు, కార్పొరేటర్‌ శేషగిరి, రేవతిరెడ్డి, అంగడి మల్లేష్‌, లక్ష్మీపతిరాజు, సత్తిబాబు, రమేష్‌, మహేష్‌, నీలకంఠం, కుమారస్వామి పాల్గొన్నారు.

గ్యాస్‌ పైప్‌లైన్‌ లీక్‌.. మరమ్మతులు



మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

సుభాష్‌నగర్‌: కొంపల్లి మున్సిపల్‌ దూలపల్లిలోని అశోక ఎలామైసస్‌ వద్ద మంగళవారం గ్యాస్‌ పైప్‌ లీక్‌ అయ్యింది. దీంతో అక్కడ గ్యాస్‌ వాసనలు రావడంతో స్థానికులు భాగ్యనగర్‌ గ్యాస్‌ ఏజెన్సీ నిర్వాహకులకు సమాచారం అందించారు. సంబంధిత సిబ్బంది అక్కడికి చేరుకొని మూడు గంటల పాటు శ్రమించి మరమ్మతులు చేపట్టడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

21న సాయుధ పోరాట వార్షికోత్సవ సభ

కుత్బుల్లాపూర్‌: సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభను ఈ నెల 21వ తేదీన నిర్వహిస్తున్నట్లు బాచుపల్లి మండల కమిటీ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. ప్రగతినగర్‌ మిథిలానగర్‌లోని సుందరయ్య భవన్‌లో సాయంత్రం ఆరు గంటలకు సమావేశం ఉంటుందని పేర్కొంది.



ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్‌ నేతలు

మేడ్చల్‌ జిల్లా కలెక్టరేట్‌ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, కలెక్టర్‌ గౌతమ్‌ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కుత్బుల్లాపూర్‌ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్‌ సీనియర్‌ నాయకులు ఈట అవిజె జేమ్స్‌, పండారి, అనిల్‌ రెడ్డి, అంజలీ యాదవ్‌, గడ్డం రాజేందర్‌ రెడ్డి, నాగరాజు, విజయ్‌ పాల్గొన్నారు. – కుత్బుల్లాపూర్‌

ఎమ్మెల్యేను గల్లీలో ఉరికించి కొడతాం

- సీఎంపై నోరుపారేసుకోవడం సరికాదు
- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌

కుత్బుల్లాపూర్‌: ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ ఒళ్లు దగ్గర పెట్టుకుని సీఎం రేవంత్‌రెడ్డి గురించి మాట్లాడాలని, మరోసారి సీఎంపై నోరు పారేసుకుంటే గల్లీల్లో ఉరికించి కొడతామని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌ సీనియర్‌ నేత కూన శ్రీశైలంగౌడ్‌ అన్నారు. మంగళవారం ఆయన గాజులరామారంలోని కాంగ్రెస్‌ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టీడీపీలో గెలిచి బీఆర్‌ఎస్‌ పార్టీలోకి ఫిరాయించిన వివేకానంద్‌కు తమ నాయకుల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఇప్పటికైనా వివేకానంద్‌ భాష మార్చుకోకపోతే కుత్బుల్లాపూర్‌లో తిరగనియ్యబోమని హెచ్చరించారు. సమావేశంలో మాజీ జడ్పీ వైస్‌ చైర్మన్‌ ప్రభాకర్‌ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి, కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్‌ పార్టీ బ్లాక్‌ అధ్యక్షులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

కాంగ్రెసోళ్లను ఎక్కడా తిరగనివ్వం

- బీఆర్‌ఎస్‌ కార్పొరేటర్లు, నాయకులు



సమావేశంలో పాల్గొన్న బీఆర్‌ఎస్‌ కార్పొరేటర్లు, నాయకులు

కుత్బుల్లాపూర్‌: ఎమ్మెల్యే వివేకానంద్‌పై మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్‌ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, మా కార్యకర్తలు తలుచుకుంటే కాంగ్రెసోళ్లను ఎక్కడా తిరగనియ్యరని బీఆర్‌ఎస్‌ కార్పొరేటర్లు, నాయకులు అన్నారు. చింతల్‌ బీఆర్‌ఎస్‌ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వివిధ పార్టీలు మారిన కూన శ్రీశైలంగౌడ్‌ ఫిరాయింపుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. విద్యావంతుడిగా ఉన్న వివేకానంద్‌ను విమర్శించే స్థాయి కాంగ్రెస్‌కు లేదన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు జగన్‌, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు గౌరీష్‌, సురేష్‌ రెడ్డి, బీఆర్‌ఎస్‌ డివిజన్‌ అధ్యక్షుడు రుద్ర అశోక్‌, పోలే శ్రీకాంత్‌రెడ్డి, కమలాకర్‌ తదితరులు పాల్గొన్నారు.

శాంతి వన బుద్ధ విహార్‌ కమిటీ ఎన్నిక

జగద్గిరిగుట్ట: డివిజన్‌ పరిధిలోని షిరిడీ హిల్స్‌లో ఉన్న శాంతి వన బుద్ధ విహార్‌ నూతన కమిటీని మంగళవారం ప్రకటించారు. చైర్మన్‌గా ఏసురత్నం, అధ్యక్షుడిగా చుండూరు దాసు, జనరల్‌ సెక్రటరీగా వెంకటేష్‌, క్యాషియర్‌గా ఎస్‌ రాజు, దుర్గయ్య, కమిటీ సభ్యులుగా రమేష్‌, స్వామి దాస్‌, మహేందర్‌, శేషు, చంద్రశేఖర్‌, నాగేష్‌, ప్రభాకర్‌, లక్ష్మణ్‌, రాములు, దుర్గయ్య, కొమురయ్య, జీవన్‌, ఆదర్శ్‌, సాయి, స్టాలిన్‌, కరుణాకర్‌, పోచయ్య, గణపతి, సుందరయ్య, శ్యాంరాజు, రాజు, అనిల్‌, నరేందర్‌, రాము, రమేష్‌, జర్నయ్యలను ఎన్నుకున్నారు. ఇటీవలే రూ.10 లక్షలతో అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్నామని, త్వరలో ఈ బుద్ధ విహార్‌లో ఎత్తైన అంబేద్కర్‌ విగ్రహ ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు చేస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు.



సర్కిల్‌ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఉప కమిషనర్‌ నరసింహ



గాజులరామారం సర్కిల్‌ కార్యాలంలో .. ఉప కమిషనర్‌ మల్లారెడ్డి, కార్పొరేటర్‌ శేషగిరి



కాంగ్రెస్‌ కార్యాలయంలో జెండాను ఎగురవేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌

జాతీయజెండా రెపరెపలు



దుండిగల్‌ మున్సిపల్‌ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఎగరవేస్తున్న చైర్‌పర్సన్‌ కృష్ణవేణి

కుత్బుల్లాపూర్‌: నియోజకవర్గ వ్యాప్తంగా మంగళవారం కాంగ్రెస్‌ పార్టీ, అధికారుల ఆధ్వర్యంలో ప్రజాపాలన దినం, బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం, బీఆర్‌ఎస్‌ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లికి క్షీరాభిషేకాలు జరిగాయి. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికరంగా నిర్వహించాలని బీజేపీ నాయకులు డిమాండ్‌ చేశారు. తెలంగాణ తల్లికి అవమానం జరిగిందంటూ బీఆర్‌ఎస్‌ శ్రేణులు క్షీరాభిషేకాలు చేశారు. మరో వైపు అధికార కాంగ్రెస్‌ పార్టీ నాయకులు, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఎగరవేసి వందనం చేశారు. ఇలా మూడు పార్టీలు సెప్టెంబరు 17న తమకు అనుకూలంగా మలచుకునేందుకు యత్నించాయి.



జాతీయ జెండాను ఎగర వేస్తున్న కుత్బుల్లాపూర్‌ తహసిల్దార్‌ అబ్దుల్‌ రహమాన్‌ఖాన్‌



ప్రగతినగర్‌లో విమోచన దినోత్సవంలో పాల్గొన్న బీజేపీ శ్రేణులు



జగద్గిరిగుట్ట లాస్ట్‌ బస్టాప్‌లో తెలంగాణ తల్లికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్‌



గండిమైసమ్మ బీఆర్‌ఎస్‌ కార్యాలయంలో తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



బౌరంపేట్‌లో జాతీయజెండాను ఎగరవేసిన కౌన్సిలర్‌ బాలామణి



కొంపల్లి మున్సిపల్‌ కార్యాలయం వద్ద ..చైర్మన్‌ సన్న శ్రీశైలంయాదవ్‌, కౌన్సిలర్లు..



షాపూర్‌నగర్‌లో జెండాను ఎగరవేస్తున్న బీజేపీ నేత డాక్టర్‌ ఎస్‌.మల్లారెడ్డి

బ్యాంకింగ్‌ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



అవగాహన ర్యాలీలో పాల్గొన్న పోస్టల్‌ సిబ్బంది

జగద్గిరిగుట్ట: పోస్టాఫీస్‌లో బ్యాంకింగ్‌ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్‌ డిపార్ట్‌మెంట్‌ సిబ్బంది సూచించారు. జగద్గిరిగుట్టలోని పలు ప్రాంతాల్లో బ్యాంకింగ్‌ సేవలపై మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. పోస్టల్‌ జీవిత బీమా, ప్రమాద బీమా, సీనియర్‌ సిటిజన్‌ పథకం తదితర పథకాలపై వివరించారు. డివిజన్‌ పరిధిలోని భూదేవా హిల్స్‌లో బుధవారం పోస్టల్‌ డిపార్ట్‌మెంట్‌ డాక్‌ కమ్యూనిటీ డెవలప్‌మెంట్‌ ప్రోగ్రాం (డీసీడీపీ) నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

జలమండలి ఆధ్వర్యంలో తాగునీరు

చింతల్‌: వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం జరిగిన గణేష్‌ నిమజ్జన శోభాయాత్రలో భక్తులకు జలమండలి ఆయా ప్రాంతాల్లో తాగునీటి పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఉదయం 8 గంటల నుంచి జలమండలి అధికారులు, సిబ్బంది ఆయా కేంద్రాలను అందుబాటులోకి తీసుకొచ్చి నీటి పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కుత్బుల్లాపూర్‌ లోని వెన్నెల గడ్డ చెరువు, కుత్బుల్లాపూర్‌ మున్సిపల్‌ చౌరస్తా, ఈఎస్‌ఐ ఆసుపత్రి జీడిమెట్ల, గాజులరామవరం చౌరస్తా, సూరారం చెరువు వద్ద ఏర్పాటు చేసిన కేంద్రాలను కుత్బుల్లాపూర్‌ వాటర్‌ వర్క్స్‌ జీఎం అశోక్‌, డీజీఎంలు, మేనేజర్లు కేంద్రాల వద్ద నీటి పంపిణీ విధానాన్ని పరిశీలించారు.



తాగునీటి పంపిణీని పరిశీలిస్తున్న జలమండలి జీఎం అశోక్‌